సాక్షి
రంగారెడ్డి
శనివారం । 14 । అక్టోబర్ । 2023



విలువలతో కూడిన విద్య..

విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.డి.రవీందర్ అన్నారు. 2లో▸



ప్రజల్లోకి తీసుకెళ్లండి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రచార రథాలను ప్రారంభించారు. 2లో▸



ప్రజలకేం చేశారు?

యాభై ఏళ్ల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని ఎమ్మెల్యే మంచిరెడ్డి పేర్కొన్నారు. 2లో▸

సరికొత్తగా..

ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక చర్యలు

- చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్న ఎన్నికల సంఘం
- పారదర్శకంగా నిర్వహించడం.. పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యం

షాద్‌నగర్: అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు పోలింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పలు చర్యలు చేపట్టింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా వినియోగించి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. గతంతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో మరిన్ని కొత్త పద్ధతులు, విధానాలను ఎన్నికల సంఘం ప్రవేశపెడుతోంది.

సీ విజిల్‌కు మరింత పదును

ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు 2014లో ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం దీన్ని ఆధునికీకరించడంతో పాటు ఎఫ్ఎస్‌టీ (ఫ్లయింగ్ స్క్వాడ్)తో అనుసంధానం చేసింది. అక్రమానికి సంబంధించిన ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలో అధికారులు అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపట్టి ఫిర్యాదుదారుకు సమాచారమిస్తారు. ఫిర్యాదుకు సంబంధించిన సమాచారం జిల్లా ఎన్నికల అధికారితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చేరుతుంది.

ఈవీఎంలపై అభ్యర్థుల ఫొటోలు

తమ అభ్యర్థిని గుర్తించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈవీఎంలలో స్వల్ప మార్పులు చేసింది. గతంలో ఓటింగ్ యంత్రాలపై పార్టీ గుర్తు, అభ్యర్థి పేరు మాత్రమే ఉండేవి. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఫొటోలు



కూడా పెట్టనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోస్టల్ బ్యాలెట్‌పైనా ముద్రించేందుకు చర్యలు చేపట్టింది.

మై ఓటర్ హెల్ప్‌లైన్ యాప్

గతంలో ఓటర్లకు తమ ఓటు ఏ కేంద్రంలో ఉందో తెలియకపోవడం, కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు చోట్ల ఉండటంతో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ నేపథ్యంలో మై ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ప్రవేశపెట్టింది. ఈ యాప్‌ను ఫోన్‌లో సులభంగా డౌన్‌లోడ్ చేసుకొని ఓటరు కార్డు ఎపిక్ నంబర్ అందులో నమోదు చేస్తే ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం ఉందనే వివరాలు తెలుస్తాయి.

ముందే పోస్టల్ ఓటింగ్

ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములయ్యే అధికారులు, సిబ్బంది ఈ దఫా పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందుగానే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. గతంలో పోస్టల్ బ్యాలెట్లను ఎన్నికల విధులకు హాజరయ్యే సమయంలో వేసేందుకు అవకాశం ఉండేది.

అకౌంటింగ్ బృందాల ఏర్పాటు

ఎన్నికల సమయంలో వ్యయ నియంత్రణ అనేది లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో ఖర్చులను కట్టడి చేసేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో మొదటిసారి నియోజకవర్గానికో అకౌంటింగ్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిశీలకులకు 15 రోజులకోసారి వివరాలు అందించాల్సి ఉండేది. ప్రస్తుతం ప్రచారంతో పాటు ఇతరత్రా కార్యక్రమాలకు చేస్తున్న వ్యయాన్ని పరోక్షంగా అకౌంటింగ్ బృందాలు పరిశీలించనున్నాయి.

యూత్ పోలింగ్ కేంద్రాలు

మహిళలు, దివ్యాంగుల ఓటు శాతం పెంపొందించే ఉద్దేశంతో గతంలో వీరికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో యువ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో యూత్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. వీటిని యువ అధికారులే నిర్వహించనున్నారు. మొదటిసారి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్నారు.

కొలువుదీరిన కొత్త కలెక్టర్

- బాధ్యతలు స్వీకరించిన హోళికేరి

సాక్షి, రంగారెడ్డిజిల్లా: కొత్త కలెక్టర్ కొలువుదీరారు. హరీశ్ స్థానంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న భారతి హోళికేరిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మంచిర్యాల, మెదక్ కలెక్టర్‌గా ఆమె సేవలందించారు. ప్రభుత్వ ఉత్తర్వులు అందుకున్న ఆమె హుటాహుటిన కలెక్టరేట్‌కు చేరుకొని శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, భూపాల్‌రెడ్డి, డీఆర్‌ఓ సంగీత, ఏఓ ప్రమీల ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ముక్కు సూటితనం,విధి నిర్వహణలో నిక్కచ్చి గా వ్యవహరించడం, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకపోవడం ప్రత్యేకతగా ఆమెకు పేరుంది.

అలసత్వం పనికి రాదు

ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కొత్త కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, భూపాల్ రెడ్డి, డీఆర్‌ఓ సంగీతతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతం



బాధ్యతలు స్వీకరిస్తున్న హోళికేరి

గా నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని, అన్ని సెషన్లకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని, పోలింగ్ రోజు, ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నోడల్ అధికారులు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆమె సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ ప్రభాకర్, సీపీఓ సౌమ్య, డీసీసీఓ ధాత్రిదేవి, పరిశ్రమల శాఖ అధికారి రాజేశ్వర్ రెడ్డి, విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ రాథోడ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

పోలింగ్ కేంద్రం పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీసీపీ నారాయణరెడ్డి

కొత్తూరు: మండల పరిధిలోని మల్లాపూర్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి పరిశీలించారు. మండలంలో సమస్యాత్మక కేంద్రంగా గుర్తించిన ఈ సెంటర్‌లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు పోలీసులకు సహకరించాలని స్థానికులకు సూచించారు. పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లపై స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏసీపీ రాంచందర్‌రావు, ఆర్డీఓ వెంకటమాధవరావు, సీఐ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రులతో మాజీ ఎమ్మెల్యే భేటీ



మంత్రులతో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులను కలిసిన వారిలో కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ ఉన్నారు.

రైతులు వ్యవసాయ అధికారులకు సహకరించాలి



పూల తోటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి

షాబాద్: రైతులు పంటల సాగు విషయంలో అధికారులకు సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి అన్నారు. షాబాద్ క్లస్టర్‌లో రైతులు సాగు చేసిన పంటల నమోదును శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వే నంబర్ల వారీగా రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేయాలని సూచించారు. దీంతో సాగు విస్తీర్ణం లెక్క సక్రమంగా తెలుస్తుందని, పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం, ఏఈఓ రాజేశ్వరి, పలువురు రైతులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

గురుకుల విద్యాలయాల సంస్థ అడిషనల్ సెక్రటరీ పార్వతీదేవి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్వతీదేవి

మొయినాబాద్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అడిషనల్ సెక్రటరీ పార్వతీదేవి అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గురుకుల పాఠశాల ఆవరణలో నాలుగు రోజులపాటు నిర్వహించే గురుకులాల జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 11 బాలుర గురుకులాల నుంచి 955 మంది విద్యార్థులు పాల్గొంటున్న క్రీడా పోటీలను ఆమె బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గురుకులాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి శారద, భాస్కర ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంచందర్‌రావు, ప్రాంతీయ క్రీడాధికారి ఉదయభాస్కర్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ ఆదిబాబు, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా బాస్‌గా క్యామ?



మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్

- 16న అధికారిక ప్రకటన వెలువడే అవకాశం
- మల్లేశ్‌ను బుజ్జగించిన అధిష్టానం
- ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ హామీ

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా క్యామ మల్లేశ్ పగ్గాలు చేపట్టబోతున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఈ నెల 16న అధికారికంగా ప్రకటన వెలువడనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇబ్రహీంపట్నం నుంచి టికెట్ ఆశించిన ఆయన కొద్ది రోజులుగా స్తబ్దుగా ఉండిపోయారు. సిట్టింగులకే టికెట్లు కేటాయించడంతో అలకబూనారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నేరుగా ఇంటికి వెళ్లి పార్టీ కోసం పని చేయాలని కోరినా నామమాత్రంగా ఉండిపోయారు. అధిష్టానం నుంచి సరైన హామీ వచ్చే వరకు వేచి చూశారు. ఈ క్రమంలో శనివారం మంత్రి కేటీఆర్ ఫోన్ చేయడంతో ప్రగతి భవన్‌కు చేరుకున్నారు. క్యామ మల్లేశ్‌తో మంత్రి సమగ్రంగా మాట్లాడినట్లు తెలిసింది. పార్టీ కోసం పని చేసే వారికి తప్పకుండా ముఖ్యమంత్రి న్యాయం చేస్తారని హామీ ఇచ్చినట్లు సమాచారం. అందులో భాగంగానే పార్టీ జిల్లా పగ్గాలు అప్పగించనున్నట్లు తెలిసింది. దీంతో పాటు కురుమ కులస్తులకు ఎమ్మెల్యే సీట్లు ఇవ్వలేదని.. లోక్‌సభ ఎన్నికల్లో తప్పకుండా ప్రాధాన్యం కల్పిస్తామని.. భువనగిరి నుంచి క్యామకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం.

కుప్పలు తెప్పలుగా..

- ఎన్నికల వేళ పోలీసుల విస్తృత తనిఖీలు
- ఆధారాలు లేకుండా భారీగా పట్టుబడుతున్న నగదు

నందిగామ: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. మండల కేంద్రమైన నందిగామలో గురువారం రాత్రి స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా ముగ్గురి నుంచి రూ.7.55 లక్షలు పట్టుబడినట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి రూ.4లక్షల నగదును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నామని, మరో కారులో హైదరాబాదులోని బహదూర్‌పురకు చెందిన అమీర్ షోహెబ్ వద్ద రూ.2.80 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అయ్యప్పస్వామి టెంపుల్ సమీపంలో వాహనాలను తనిఖీ చేయగా హైదరాబాద్‌లోని గోల్కొండకు చెందిన అమీర్ సాహెబ్ వాహనంలో రూ.75 వేలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న నగదును డిస్ట్రిక్ట్ గ్రేవియన్స్ కమిటీకి అప్పగించినట్లు చెప్పారు.

రూ.4.50 లక్షలు పట్టివేత

షాబాద్: పోలీసుల వాహన తనిఖీలో నగదు పట్టుబడింది. మండలంలోని మద్దూరు గేట్ వద్ద శుక్రవారం పోలీసులు వాహనాల తని చేపట్టగా నగరానికి చెందిన ఓ వ్యక్తి కారులో రూ.4.50 లక్షలు నగదు పట్టుబడ్డాయి. స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



నందిగామలో స్వాధీనం చేసుకున్న నగదు

రూ.7.35 లక్షలు పట్టివేత

కొత్తూరు: వాహనాల తనిఖీల్లో ఇద్దరి నుంచి పోలీసులు రూ.7.35 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ శంకర్‌రెడ్డి కథనం ప్రకారం.. కుమ్మరిగూడ గ్రా మానికి చెందిన ఆనంద్‌గౌడ్ తన కారులో గ్రామానికి వెళ్తుండగా తిమ్మాపూర్ వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు అతని నుంచి రూ.4.35 లక్షలు స్వాధీ నం చేసుకున్నారు. మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తుండగా నందిగామ మండలం తాళ్లగూడ కు చెందిన మల్లేశ్‌గౌడ్ బైకుపై తీసుకెళ్తున్న రూ.3లక్షల నగదును గుర్తించారు. ఇద్దరూ నగదుకు సంబంధించిన సరైన వివరాలు, పత్రాలు చూపకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.

కౌలు రైతులకు అండగా ఉంటాం

టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం

యాచారం: వంద ఏళ్లకు పైగా, నాలుగు తరాలకు చెందిన రైతులు నందివనపర్తి ఓంకారేశ్వరాలయ భూముల్లో సాగు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని.. ఆ భూములపై కౌలు రైతులకు హక్కులు కల్పించకపోవడం దారుణమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. నస్దిక్‌సింగారంలో ఓంకారేశ్వరాలయ భూములను శుక్రవారం పరిశీలించారు. కౌలు రైతుల వివరాలు.. ఎన్ని ఏళ్ల నుంచి సాగులో ఉన్నారు.. కౌలు చెల్లింపు రసీదు.. పహణీల్లో కౌలు రైతుల పేర్ల నమోదు.. సాగుయోగ్యంగా మార్చుకోవడం కోసం డబ్బులెన్ని ఖర్చు చేశారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వంద ఏళ్లుగా సాగు చేసుకుంటూ.. కౌలు చట్టం నిబంధనలు పాటిస్తున్న రైతులకు ఆ భూములపై సర్వ హక్కులు కల్పించి పట్టాదారు, పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు అండగా ఉంటామని, న్యాయస్థానాల్లోనే తేల్చుకుంటామని తేల్చి చెప్పారు. కేసీఆర్ సర్కార్‌కు భూముల సేకరణ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని కోదండరాం విమర్శించారు. కార్యక్రమంలో తాడిపర్తి సర్పంచ్ దూస రమేష్, రైతులు కవుల సరస్వతి, దార సత్యం, సామ నిరంజన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఓంకారేశ్వరాలయ భూముల కౌలు రైతులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య

షాద్‌నగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అన్నారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం చేపట్టిన బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. త్వరలో ఎన్నికలు జరగనుండడంతో ఆయా పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు మాయమాటలు చెబుతున్నాయని.. అమలుకు నోచుకోని ఉచిత హామీలు ఇస్తున్నాయని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలకొండ కాంతయ్య

కేంద్ర ప్రభుత్వం జన్‌ధన్ ఖాతాలు తెరిపించి ప్రతి ఖాతాలో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పి నేటికి ఒక్క రూపాయి కూడ జమ చేయలేదన్నారు. రోజు రోజుకూ ఇంధనం ధరలు పెరుగుతుండంతో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, సామాన్యులు జీవించడం భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు. దళితులను సీఎం చేస్తామని, మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. దళితులందరికీ దళితబంధు ఇస్తామని చెప్పి ఆ పార్టీ నేతలకే ఇస్తున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలందరికీ నిర్మించి ఇవ్వడం లేదని, గృహలక్ష్మి పథకానికి సంబంధించి దరఖాస్తులు తీసుకొని నిరుపేదల్లో ఆశలు పెంచుతున్నారని విమర్శించారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి, నాయకులు బుద్దుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, లక్ష్మయ్య, గడ్డం జంగయ్య, బాలమ్మ, అనిత, దామోదర్‌రెడ్డి, రమేష్, శేఖర్, యాదయ్య, సీతారాం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దేశానికే ఆదర్శం తెలంగాణ

- చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్, ఎన్కెపల్లి గ్రామాల్లో శుక్రవారం పార్టీ ఎన్నికల ప్రచార సమావేశాలు నిర్వహించారు. ఎన్కెపల్లిలోని ఓ ఫాంహౌస్‌లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడని, నిరంతరం ప్రజా సేవ కోసమే పరితపిస్తారని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఏళ్లుగా ఎదురుచూసిన 111 జీవో ఎత్తి వేసిన విషయాన్ని గుర్తు చేశారు. చేవెళ్లలో ఎమ్మెల్యే కాలె యాదయ్యను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి

కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు మంజుల, అఖిల భారత యాదవ సంఘం కార్యవర్గ సభ్యుడు ముదిగొండ రవియాదవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోర శ్రీనివాస్, పార్టీ ఉపాధ్యక్షుడు జీవంతు, ఎంపీటీసీ రితీష్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉండండి.. ఆశీర్వదించండి

- మంత్రి సబితారెడ్డి

హుడాకాంప్లెక్స్: ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆమె కోరారు. శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సరూర్‌నగర్ డివిజన్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపినట్లు చెప్పారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేయడానికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. విద్యాశాఖ నుంచి రూ.100 కోట్లు వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి సైనికుల్లాంటి కార్యకర్తల బలం ఉందని, ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి గడపకూ బీఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు చేరాయని, వారందరినీ కలిసి మరింత మంచి కోసం బీఆర్ఎస్‌కు మద్దతు కోరాలన్నారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధులుగా పని చేయాలన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు అరవింద్ శర్మ, బేర బాలకిషన్, మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మిస్సింగ్ కేసు విషాదాంతం

- తోలుకట్ట సమీపంలో మల్లేశ్ మృతదేహం లభ్యం
- మూడురోజుల క్రితం పీఎస్‌లో మిస్సింగ్ కేసు నమోదు

మొయినాబాద్: ఐదు రోజులుగా కనిపించకుండా పోయిన వ్యక్తి మృతదేహం అనుమానాస్పదస్థితిలో లభించిన సంఘటన మండల పరిధిలోని తోలుకట్టలో శుక్రవారం ఉదయం వెలుగుచూసింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తోలుకట్ట గ్రామానికి చెందిన మోంగ్ర మల్లేశ్ (50) కిరాణాషాప్ నిర్వహిస్తున్నాడు. మల్లేశ్ ఈనెల 9న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ క్రమంలో భర్త కనిపించడంలేదని అతని భార్య పార్వతమ్మ బుధవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కాగా శుక్రవారం ఉదయం తోలుకట్ట గేటు సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో మల్లేశ్ మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి మెడకు టవల్ బిగించి మొడ భాగంలో కమిలి పోయినట్లు ఉంది. పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మృతిపై పలు అనుమానాలు..

మల్లేశ్‌ను ఎవరో హత్య చేసి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమిలో పడేసి ఉంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉరి వేసుకున్నట్లు మెడకు టవల్ ఉన్నా భూమిపైనే పడుకుని ఉండటం, టవల్ ఒక చిన్న అలందంటుకు కట్టి ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిందని.. మూడు రోజుల క్రితమే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు చెబుతున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

‘పట్నం’లో కాంగ్రెస్‌కు బలమైన కేడర్



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కోదండరెడ్డి

- దండెం రాంరెడ్డిని రంగంలోకి దింపుతాం
- ఆత్మీయ సమ్మేళనంలో కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ దండెం రాంరెడ్డికి ఇప్పించేందుకు తనవంతు కృషిచేస్తానని ఆ పార్టీ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి పేర్కొన్నారు. పెద్దఅంబర్‌పేటలోని తార కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి నాయకుల సమావేశానికి కోదండరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని, అంతర్గత విభేదాల వల్ల ప్రతి ఎన్నికల్లో పార్టీ ఓటమికి గురవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దండెం రాంరెడ్డి గెలుపు కోసం ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీపట్నం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రమేష్‌గౌడ్, దండెం నర్సింహారెడ్డి, పెద్దఅంబర్‌పేట 7వ వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి, హుస్సేన్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం సేవాదళ్ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు హ తిరామ్, శ్రీనివాస్, విట్టల్, రాజశేఖర్‌రెడ్డి, గోపాల్, శంకర్, నర్సింగ్, రాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల రథానికి పూజలు..

ఎన్నికల ప్రచారం కోసం తాను స్వయంగా తయారు చేయించుకున్న ప్రచార రథాన్ని మండలంలోని గండిచెరువులోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం పెద్దఅంబర్‌పేటలోని బోనమ్మ ఆలంలో పూజలు నిర్వహించి ఆత్మీయ సమావేశానికి తరలివెళ్లారు.

విలువలతో కూడిన విద్య అవసరం

- ఉస్మానియా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్
- ఘనంగా ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న రవీందర్, అతిథులు

బడంగ్‌పేట్: విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు సాగుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. డి.రవీందర్ అన్నారు. ఇందుకు విద్యార్థులతోపాటు అధ్యాపకులు, ఆయా విద్యా సంస్థల నిర్వాహకులు సైతం కృషి చేయాలని పేర్కొన్నారు. బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ (మాటూరి వెంకట సుబ్బారావు) ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం 2019– 23 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రవీందర్ మాట్లాడారు. ప్రధానమంత్రి మోదీ నినాదం ‘నిర్వహించు–సంస్కరించు–రూపాంతరించు’ అనే సిద్ధాంతాలతో జీవితంలో ముందుకు పోవాలన్నారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి మాట్లాడుతూ ఎంవీఎస్సార్ కళాశాలలో గత 42 ఏళ్లగా నాణ్యమైన సాంకేతిక విద్యనందిస్తూ ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. కళాశాల చైర్మన్ డా.కె.పి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు తమ కళాశాల నుంచి 25 వేల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పూర్తి చేయడం గర్వంగా ఉందన్నారు. ఏడాదికేడాది ఉత్తమ విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కాలేజ్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందచేశారు. ఓయూ రిజిస్ట్రార్ పి.లక్ష్మినారాయణ, టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, ఓయూ ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ డీన్ ఎం.కుమార్, ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ వెంకటేష్, ఎంవీఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌జీఎస్ మూర్తి, సొసైటీ సెక్రటరీ ఎం.కృష్ణకుమార్, వైస్ చైర్మన్ పీవీ కశ్యప్, జాయింట్ సెక్రటరీలు వాసుదేవరావు, ఉమాదేవి, కోశాధికారి జూపూడి సుధాకర్, మెంబర్లు పార్థసారథి, ఎంవీఎస్ పవన్ కుమార్, హిరణ్మయి, సాగరిక, వెంకటేశ్వర గుప్త , ప్రభాకర్, కళాశాల ప్రొఫెసర్లు ప్రసన్నకుమార్, వేణుగోపాల్ రావు ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మూర్తి ఈ కార్యక్రమానికి సంధానకర్తగా వ్యవహరించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో క్యాంపస్ సందడిగా మారింది.

ఎయిర్‌పోర్టులో వలస కార్మికుడి మృతి

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదవశాత్తు వలస కార్మికుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన విరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి కు చెందిన రామ్‌కరన్(26) శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఎయిపోర్టులోని ఓ భవనంపై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. స్థానికులు వెంటనే పట్టణంలోని లిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడే మృతిచెందాడు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మృతిచెందాడని మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

వాహనాల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలి



పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న డీసీపీ నారాయణరెడ్డి

కడ్తాల్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రం సమీపంలో శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను శుక్రవారం సాయంత్రం ఆయన ఏసీపీ రంగస్వామితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రహదారి మీదుగా రాకపోకలు సాగించే అన్ని రకాల వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మద్యం, డబ్బు రవాణ చేస్తే చర్యలు చేపట్టాలని సూచించారు. తనిఖీల్లో సీఐ శివప్రసాద్, ఎస్‌ఐ హరిశంకర్‌గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కాపాడాల్సిన వారే.. కాటికి పంపాలని చూస్తున్నారు

- ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని వివాహితను వేధిస్తున్న కుటుంబ సభ్యులు
- మరిది దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితురాలు
- చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో చికిత్స
- కేసు నమోదు చేసిన పోలీసులు



ఆస్పత్రిలో మహేశ్వరి



తెరిచి ఉన్న బీరువా లాకర్

పహాడీషరీఫ్: జీవితాంతం తోడుగా ఉంటాడనుకున్న భర్త అకాల మరణం.. ఆ గృహిణికి శాపంగా మారింది. కట్టుకున్నవాడు దూరమైన ఆమెను కూతురులా చూసుకోవాల్సిన అత్తింటి వారు వేధింపులకు గురిచేయడం మొదలుపెట్టారు. కోడలు తమతో పాటు ఉంటే ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని భావించిన అత్త, ఆడ పడుచులు, ఆడ పడుచు భర్త, మరిది ఏకమై నిత్యం వేధిస్తున్నారు. అయినప్పటికీ ఆమె తనకు వాటాగా వచ్చిన పోర్షన్‌లో కుట్టు మిషన్ కుడుతూ జీవనోపాధి పొందుతోంది. ఇది నచ్చని ఆమె మరిది పది రోజుల క్రితం తలపై బలంగా మోదాడు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఆమె చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా.. తాజాగా గురువారం రాత్రి ఆమె నివసిస్తున్న ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న విలువైన పత్రాలు, బంగారం, నగదును అపహరించారు. ఈ ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధి ఇమాంగూడలో చోటు చేసుకుంది.

అంతమొందించాలని..

కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఇమాంగూడకు చెందిన సునీల్ కుమార్‌కు ఆసోద మహేశ్వరితో 2016లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. 2021లో డెంగీతో సునీల్ మృతి చెందాడు. వీరికి పిల్లలు లేకపోవడంతో ఎలాగైనా ఇంటినుంచి పంపించి వేయాలని అత్తింటి వారు పథకం వేశారు. ఈ నేపథ్యంలో పలుమార్లు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ నెల 2న మహేశ్వరిని అంతమొందించాలనే ఉద్దేశంతో ఆమె మరిది అనీల్ కుమార్ పదునైన ఆయుధంతో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలపాలై ప్రస్తుతం చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఈ మేరకు అనీల్‌పై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అత్త, ఆడపడుచులు, ఆడ పడుచు భర్తపై 498(ఏ) గృహహింస చట్టం కింద కేసు నమోదు చేశారు. ఒకవైపు ఆమె ఆసుపత్రిలో చికిత్సపొందుతుండగా.. ఇంటి తాళాలు పగులకొట్టి నగదు, బంగారం, విలువైన పత్రాలు తీసుకెళ్లారని మహేశ్వరి సోదరి కుమారుడు పవన్ కుమార్ శుక్రవారం పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు క్రైం ఎస్‌ఐ భాస్కర్ తెలిపారు. మిగిలిన నిందితులను త్వరలో పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. ఇదిలా ఉండగా బాధితురాలి తల్లి జంగమ్మ తదితరులు మంత్రి సబితారెడ్డిని తన కూతురుకు న్యాయం చేయాలని అభ్యర్థించారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచార రథాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిందని.. వాటిని ప్రచారరథాల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నాయకులకు సూచించారు. మండల అధ్యక్షుడు పరమేశ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్త, వైస్ ఎంపీపీలు ఆనంద్, అనంతరెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, కృష్ణయ్య, ఎంపీటీసీ గోపాల్, జిల్లా రైతుబంధు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

కాపురంలో చిచ్చు పెడుతున్నాడని..

- బావపై బామ్మర్ది దాడి
- ఆదిబట్ల సర్వీస్ రోడ్డు సమీపంలో ఘటన

ఇబ్రహీంపట్నం రూరల్: తన చెల్లెలి కాపురంలో చిచ్చుపెడుతున్నాడని బావపై బామ్మర్ది కక్ష పెంచుకొని అతడిని హతమార్చిన సంఘటన ఆదిబట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదిబట్ల ఎస్‌ఐ శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయపురం మండలం, పొర్లగడ్డతండాకు చెందిన పాట్లోతు సునీత, సీతారాం దంపతులు బీఎన్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నారు. అలాగే సీతారాం తమ్ముడు భాస్కర్‌కు సంగీతతో ఆరునెలల క్రితం వివాహం జరిగింది. భాస్కర్–సంగీతకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. వీటికి కారణం భాస్కర్ సోదరుడు సీతారం అని అనుమానంతో సంగీత చిన్నమ్మ కుమారుడు అంగోతు సాయి మరో ముగ్గురు స్నేహితులతో కలిసి శుక్రవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో సీతారంను ఆదిబట్ల సమీపంలోని శ్రీశ్రీ ఏరోసిటి దగ్గర ఉన్న సర్వీస్‌రోడ్డు వద్దకు పిలిపించి వారి వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో సీతరాం తలపై విచక్షణా రహితంగా దాడి చేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితులను అరెస్టు చేసి సీతరాంను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్‌రావు తెలిపారు.

కారును ఢీకొట్టిన లారీ

ఇద్దరికి గాయాలు

యాచారం: నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారిపై గునుగల్ గేట్ సమీపంలో లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. నగరంలోని ఎన్‌జీఓ కాలనీకి చెందిన రాజశేఖర్ తన సమీప బంధువు సరస్వతితో కలిసి కారులో శుక్రవారం సాయంత్రం యాచారం వైపు నుంచి ఇబ్రహీంపట్నం వెళ్తున్నారు. మార్గ మధ్యలో గునుగల్ గేట్ వద్ద ఇబ్రహీంపట్నం నుంచి యాచారం వైపు వస్తున్న లారీ గునుగల్ గేట్ వద్ద వారి కారును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారులో ఉన్న రాజశేఖర్, సరస్వతికి తీవ్ర గాయాలు కాగా 108లో నగరంలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ డీటీగా రామకృష్ణ



అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా వై.రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన వేణుకుమార్ శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో శంషాబాద్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రామకృష్ణ అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ కార్యాలయానికి బదిలీపై వచ్చారు రామకృష్ణ మాట్లాడుతూ.. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజా సమస్యల, రెవెన్యూ సేవల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. దీంతో పాటు మండలంలోని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటానన్నారు.

చందా ఇవ్వాలని బెదిరింపులు

- పరిశ్రమ నిర్వాహకుడి ఫిర్యాదు
- యువకులపై కేసు నమోదు

నందిగామ: నవరాత్రి ఉత్సవాల పేరుతో చందాలు కావాలంటూ ఓ పరిశ్రమ నిర్వాహకుడిని బెదిరించిన యువకులపై కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం వివరాలు.. మండల పరిధిలోని చేగూరు శివారులోని ముస్కాన్ రోటో పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో నర్సప్పగూడ గ్రామానికి చెందిన వడ్ల అరవింద్, చాకలి అశోక్, లక్ష్మణ్, రమేష్, జంగోనిగూడకు చెందిన జంగా రజినీకాంత్‌తో పాటు మరికొంత మంది ఈనెల 9న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందా కోసం పరిశ్రమలోని సూపర్‌వైజర్ పుల్లం రాజును సంప్రదించారు. దీంతో ప్రతి ఏటా ఇస్తున్నట్లుగా రూ.6500 పుల్లంరాజు ఆ యువకులకు ఇవ్వబోతుకండగా వద్దని వారించారు. మేం మీ దగ్గర అడుక్కోడానికి వచ్చామా...అంటూ దబాయించారు. అంతటితో ఆగకుండా మీ సారూ(యజమాని)ని కిందికి పిలువు అంటూ రాజును బెదిరించారు. రూ.30వేలు ఇస్తే సరే.. లేదంటే మీ సంగతి చూస్తాం అంటూ బూతులు తిట్టారు. అక్రమంగా పరిశ్రమలోకి ప్రవేశించి బూతుమాటలు తిట్టి, బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని పుల్లం రాజు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బెల్టుషాపుపై పోలీసుల దాడులు

ఇబ్రహీంపట్నం: తుర్కగూడలో శుక్రవారం ఓ బెల్ట్‌షాపుపై దాడిచేసి 10 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లుల్ ఇబ్రహీంపట్నం ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు. బెల్టుషాపులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నడిపితే సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

వాహనం ఢీకొని మహిళ దుర్మరణం

చేవెళ్ల: గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఫరూక్‌నగర్ మండలం యెల్లంపల్లికి చెందిన రాములు భార్య.. నర్సమ్మ (35) భర్తతో వేరుపడి ముగ్గురు పిల్లలతో కలిసి కొంతకాలంగా షాద్‌నగర్‌లో వేరుగా ఉంటుంది. ఆమె 12వ తేదీ (గురువారం) యెల్లంపల్లికి వెళ్లగా సాయంత్రం తిరిగి షాద్‌నగర్‌కు వచ్చింది. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున 3 గంటల సమయంలో చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల, కందవాడ బస్‌స్టేజీల మధ్య నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలు కావటంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె మృతదేహం వద్ద లభించిన ఆధారాలతో పోలీసులు.. ఆమె భర్త ఎర్ర రాములకు ఫోన్‌చేసి సమాచారం అందించారు. అయితే ఆమె చేవెళ్లకు ఎందుకు వచ్చిందో తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

సాక్షి రంగారెడ్డి

శనివారం । 14 । అక్టోబర్ । 2023

ధ్రువపత్రాల పరిశీలన

అనంతగిరి: ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో పరిశీలించారు. మొత్తం 277 మంది అభ్యర్థులకు గాను 266 మంది సర్టిఫికెట్లతో వచ్చారు. ఈ నెల 16, 17 తేదీల్లో మెడికల్ టెస్ట్ ఉంటుందని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

బీసీ మేనిఫెస్టో విడుదల చేయాలి

తాండూరు టౌన్: రాబోయే ఎన్నికల్లో బీసీల డిమాండ్లతో కూడిన మేనిఫెస్టోను విడుదల చేయాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు రాజ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు ఈ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు టికెట్లు కేటాయించాలన్నారు.

హస్తాన్ని భస్మం చేస్తాం

తాండూరు: అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపాలని చూస్తే.. ఆ హస్తాన్ని భస్మం చేసి చూపిస్తానని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మరో 45 రోజులు తన కోసం పని చేయాలని, తాను ఐదేళ్ల పాటు మీ కోసం పని చేస్తానని స్పష్టం చేశారు.

న్యూస్‌రీల్

పోలింగ్ కేంద్రం పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీసీపీ నారాయణరెడ్డి

కొత్తూరు: మండల పరిధిలోని మల్లాపూర్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి పరిశీలించారు. మండలంలో సమస్యాత్మక కేంద్రంగా గుర్తించిన ఈ సెంటర్‌లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు పోలీసులకు సహకరించాలని స్థానికులకు సూచించారు. పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లపై స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏసీపీ రాంచందర్‌రావు, ఆర్డీఓ వెంకటమాధవరావు, సీఐ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రులతో మాజీ ఎమ్మెల్యే భేటీ



మంత్రులతో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రులను కలిసిన వారిలో కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ ఉన్నారు.

రైతులు వ్యవసాయ అధికారులకు సహకరించాలి



పూల తోటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి

షాబాద్: రైతులు పంటల సాగు విషయంలో అధికారులకు సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి అన్నారు. షాబాద్ క్లస్టర్‌లో రైతులు సాగు చేసిన పంటల నమోదును శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వే నంబర్ల వారీగా రైతులు సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేయాలని సూచించారు. దీంతో సాగు విస్తీర్ణం లెక్క సక్రమంగా తెలుస్తుందని, పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం, ఏఈఓ రాజేశ్వరి, పలువురు రైతులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

గురుకుల విద్యాలయాల సంస్థ అడిషనల్ సెక్రటరీ పార్వతీదేవి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్వతీదేవి

మొయినాబాద్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అడిషనల్ సెక్రటరీ పార్వతీదేవి అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గురుకుల పాఠశాల ఆవరణలో నాలుగు రోజులపాటు నిర్వహించే గురుకులాల జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 11 బాలుర గురుకులాల నుంచి 955 మంది విద్యార్థులు పాల్గొంటున్న క్రీడా పోటీలను ఆమె బెలూన్లు ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రీడా స్ఫూర్తిని నింపేందుకు గురుకులాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి శారద, భాస్కర ఆస్పత్రి సూపరింటిండెంట్ రాంచందర్‌రావు, ప్రాంతీయ క్రీడాధికారి ఉదయభాస్కర్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ ఆదిబాబు, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సరికొత్తగా..

ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక చర్యలు

- చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్న ఎన్నికల సంఘం
- పారదర్శకంగా నిర్వహించడం.. పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యం



షాద్‌నగర్: అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు పోలింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం పలు చర్యలు చేపట్టింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా వినియోగించి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. గతంతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో మరిన్ని కొత్త పద్ధతులు, విధానాలను ఎన్నికల సంఘం ప్రవేశపెడుతోంది.

సీ విజిల్‌కు మరింత పదును

ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు 2014లో ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం దీన్ని ఆధునికీకరించడంతో పాటు ఎఫ్ఎస్‌టీ (ఫ్లయింగ్ స్క్వాడ్)తో అనుసంధానం చేసింది. అక్రమానికి సంబంధించిన ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలో అధికారులు అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపట్టి ఫిర్యాదుదారుకు సమాచారామిస్తారు. ఫిర్యాదుకు సంబంధించిన సమాచారం జిల్లా ఎన్నికల అధికారితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చేరుతుంది.

ఈవీఎంలపై అభ్యర్థుల ఫొటోలు

తమ అభ్యర్థిని గుర్తించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈవీఎంలలో స్వల్ప మార్పులు చేసింది. గతంలో ఓటింగ్ యంత్రాలపై పార్టీ గుర్తు, అభ్యర్థి పేరు మాత్రమే ఉండేవి. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఫొటోలు కూడా పెట్టనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోస్టల్ బ్యాలెట్‌పైనా ముద్రించేందుకు చర్యలు చేపట్టింది.

మై ఓటర్ హెల్ప్‌లైన్ యాప్

గతంలో ఓటర్లకు తమ ఓటు ఏ కేంద్రంలో ఉందో తెలియకపోవడం, కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు చోట్ల ఉండటంతో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ నేపథ్యంలో మై ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ప్రవేశపెట్టింది. ఈ యాప్‌ను ఫోన్‌లో సులభంగా డౌన్‌లోడ్ చేసుకొని ఓటరు కార్డు ఎపిక్ నంబర్ అందులో నమోదు చేస్తే ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం ఉందనే వివరాలు తెలుస్తాయి.

ముందే పోస్టల్ ఓటింగ్

ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములయ్యే అధికారులు, సిబ్బంది ఈ దఫా పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందుగానే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. గతంలో పోస్టల్ బ్యాలెట్లను ఎన్నికల విధులకు హాజరయ్యే సమయంలో వేసేందుకు అవకాశం ఉండేది.

అకౌంటింగ్ బృందాల ఏర్పాటు

ఎన్నికల సమయంలో వ్యయ నియంత్రణ అనేది లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో ఖర్చులను కట్టడి చేసేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో మొదటిసారి నియోజకవర్గానికో అకౌంటింగ్ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిశీలకులకు 15 రోజులకోసారి వివరాలు అందించాల్సి ఉండేది. ప్రస్తుతం ప్రచారంతో పాటు ఇతరత్రా కార్యక్రమాలకు చేస్తున్న వ్యయాన్ని పరోక్షంగా అకౌంటింగ్ బృందాలు పరిశీలించనున్నాయి.

యూత్ పోలింగ్ కేంద్రాలు

మహిళలు, దివ్యాంగుల ఓటు శాతం పెంపొందించే ఉద్దేశంతో గతంలో వీరికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో యువ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో యూత్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. వీటిని యువ అధికారులే నిర్వహించనున్నారు. మొదటిసారి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్నారు.

అలసత్వం పనికి రాదు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భారతి హోళికేరి

- నోడల్ అధికారుల సమావేశంలో కొత్త కలెక్టర్ భారతి హోళికేరి

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కొత్త కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, భూపాల్ రెడ్డి, డీఆర్‌ఓ సంగీతతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లు పూర్తి చేయాలని, అన్ని సెషన్లకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని, పోలింగ్ రోజు, ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నోడల్ అధికారులు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆమె సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ ప్రభాకర్, సీపీఓ సౌమ్య, డీసీసీఓ ధాత్రిదేవి, పరిశ్రమల శాఖ అధికారి రాజేశ్వర్ రెడ్డి, విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ రాథోడ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా బాస్‌గా క్యామ?



మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్

- 16న అధికారిక ప్రకటన వెలువడే అవకాశం
- మల్లేశ్‌ను బుజ్జగించిన అధిష్టానం
- ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ హామీ

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా క్యామ మల్లేశ్ పగ్గాలు చేపట్టబోతున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఈ నెల 16న అధికారికంగా ప్రకటన వెలువడనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇబ్రహీంపట్నం నుంచి టికెట్ ఆశించిన ఆయన కొద్ది రోజులుగా స్తబ్దుగా ఉండిపోయారు. సిట్టింగులకే టికెట్లు కేటాయించడంతో అలకబూనారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నేరుగా ఇంటికి వెళ్లి పార్టీ కోసం పని చేయాలని కోరినా నామమాత్రంగా ఉండిపోయారు. అధిష్టానం నుంచి సరైన హామీ వచ్చే వరకు వేచి చూశారు. ఈ క్రమంలో శనివారం మంత్రి కేటీఆర్ ఫోన్ చేయడంతో ప్రగతి భవన్‌కు చేరుకున్నారు. క్యామ మల్లేశ్‌తో మంత్రి సమగ్రంగా మాట్లాడినట్లు తెలిసింది. పార్టీ కోసం పని చేసే వారికి తప్పకుండా ముఖ్యమంత్రి న్యాయం చేస్తారని హామీ ఇచ్చినట్లు సమాచారం. అందులో భాగంగానే పార్టీ జిల్లా పగ్గాలు అప్పగించనున్నట్లు తెలిసింది. దీంతో పాటు కురుమ కులస్తులకు ఎమ్మెల్యే సీట్లు ఇవ్వలేదని.. లోక్‌సభ ఎన్నికల్లో తప్పకుండా ప్రాధాన్యం కల్పిస్తామని.. భువనగిరి నుంచి క్యామకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

కుప్పలు తెప్పలుగా..

- ఎన్నికల వేళ పోలీసుల విస్తృత తనిఖీలు
- ఆధారాలు లేకుండా భారీగా పట్టుబడుతున్న నగదు



నందిగామలో స్వాధీనం చేసుకున్న నగదు

నందిగామ: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. మండల కేంద్రమైన నందిగామలో గురువారం రాత్రి స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేయగా ముగ్గురి నుంచి రూ.7.55 లక్షలు పట్టుబడినట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి రూ.4లక్షల నగదును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నామని, మరో కారులో హైదరాబాదులోని బహదూర్‌పురకు చెందిన అమీర్ షోహెబ్ వద్ద రూ.2.80 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అయ్యప్పస్వామి టెంపుల్ సమీపంలో వాహనాలను తనిఖీ చేయగా హైదరాబాద్‌లోని గోల్కొండకు చెందిన అమీర్ సాహెబ్ వాహనంలో రూ.75 వేలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. స్వాధీనం చేసుకున్న నగదును డిస్ట్రిక్ గ్రీవియన్స్ కమిటీకి అప్పగించినట్లు చెప్పారు.

రూ.4.50 లక్షలు పట్టివేత

షాబాద్: పోలీసుల వాహన తనిఖీలో నగదు పట్టుబడింది. మండలంలోని మద్దూరు గేట్ వద్ద శుక్రవారం పోలీసులు వాహనాల తని చేపట్టగా నగరానికి చెందిన ఓ వ్యక్తి కారులో రూ.4.50 లక్షలు నగదు పట్టుబడ్డాయి. స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

రూ.7.35 లక్షలు పట్టివేత

కొత్తూరు: వాహనాల తనిఖీల్లో ఇద్దరి నుంచి పోలీసులు రూ.7.35 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ శంకర్‌రెడ్డి కథనం ప్రకారం.. కుమ్మరిగూడ గ్రా మానికి చెందిన ఆనంద్‌గౌడ్ తన కారులో గ్రామానికి వెళ్తుండగా తిమ్మాపూర్ వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు అతని నుంచి రూ.4.35 లక్షలు స్వాధీ నం చేసుకున్నారు. మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తుండగా నందిగామ మండలం తాళ్లగూడ కు చెందిన మల్లేశ్‌గౌడ్ బైకుపై తీసుకెళ్తున్న రూ.3లక్షల నగదును గుర్తించారు. ఇద్దరూ నగదుకు సంబంధించిన సరైన వివరాలు, పత్రాలు చూపకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.

కౌలు రైతులకు అండగా ఉంటాం

టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం



ఓంకారేశ్వరాలయ భూముల కౌలు రైతులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

యాచారం: వంద ఏళ్లకు పైగా, నాలుగు తరాలకు చెందిన రైతులు నందివనపర్తి ఓంకారేశ్వరాలయ భూముల్లో సాగు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారని.. ఆ భూములపై కౌలు రైతులకు హక్కులు కల్పించకపోవడం దారుణమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. నస్దిక్‌సింగారంలో ఓంకారేశ్వరాలయ భూములను శుక్రవారం పరిశీలించారు. కౌలు రైతుల వివరాలు.. ఎన్ని ఏళ్ల నుంచి సాగులో ఉన్నారు.. కౌలు చెల్లింపు రసీదు.. పహణీల్లో కౌలు రైతుల పేర్ల నమోదు.. సాగుయోగ్యంగా మార్చుకోవడం కోసం డబ్బులెన్ని ఖర్చు చేశారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వంద ఏళ్లుగా సాగు చేసుకుంటూ.. కౌలు చట్టం నిబంధనలు పాటిస్తున్న రైతులకు ఆ భూములపై సర్వ హక్కులు కల్పించి పట్టాదారు, పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు అండగా ఉంటామని, న్యాయస్థానాల్లోనే తేల్చుకుంటామని తేల్చి చెప్పారు. కేసీఆర్ సర్కార్‌కు భూముల సేకరణ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని కోదండరాం విమర్శించారు. కార్యక్రమంలో తాడిపర్తి సర్పంచ్ దూస రమేష్, రైతులు కవుల సరస్వతి, దార సత్యం, సామ నిరంజన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలకొండ కాంతయ్య

షాద్‌నగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అన్నారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం చేపట్టిన బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. త్వరలో ఎన్నికలు జరగనుండడంతో ఆయా పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు మాయమాటలు చెబుతున్నాయని.. అమలుకు నోచుకోని ఉచిత హామీలు ఇస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జన్‌ధన్ ఖాతాలు తెరిపించి ప్రతి ఖాతాలో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పి నేటికి ఒక్క రూపాయి కూడ జమ చేయలేదన్నారు. రోజు రోజుకూ ఇంధనం ధరలు పెరుగుతుండంతో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, సామాన్యులు జీవించడం భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు. దళితులను సీఎం చేస్తామని, మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. దళితులందరికీ దళితబంధు ఇస్తామని చెప్పి ఆ పార్టీ నేతలకే ఇస్తున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలందరికీ నిర్మించి ఇవ్వడం లేదని, గృహలక్ష్మి పథకానికి సంబంధించి దరఖాస్తులు తీసుకొని నిరుపేదల్లో ఆశలు పెంచుతున్నారని విమర్శించారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి, నాయకులు బుద్దుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, లక్ష్మయ్య, గడ్డం జంగయ్య, బాలమ్మ, అనిత, దామోదర్‌రెడ్డి, రమేష్, శేఖర్, యాదయ్య, సీతారాం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దేశానికే ఆదర్శం తెలంగాణ

- చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్, ఎన్కెపల్లి గ్రామాల్లో శుక్రవారం పార్టీ ఎన్నికల ప్రచార సమావేశాలు నిర్వహించారు. ఎన్కెపల్లిలోని ఓ ఫాంహౌస్‌లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడని, నిరంతరం ప్రజా సేవ కోసమే పరితపిస్తారని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఏళ్లుగా ఎదురుచూసిన 111 జీవో ఎత్తి వేసిన విషయాన్ని గుర్తు చేశారు. చేవెళ్లలో ఎమ్మెల్యే కాలె యాదయ్యను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు మంజుల, అఖిల భారత యాదవ సంఘం కార్యవర్గ సభ్యుడు ముదిగొండ రవియాదవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోర శ్రీనివాస్, పార్టీ ఉపాధ్యక్షుడు జీవంతు, ఎంపీటీసీ రితీష్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉండండి.. ఆశీర్వదించండి

- మంత్రి సబితారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

హుడాకాంప్లెక్స్: ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆమె కోరారు. శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సరూర్‌నగర్ డివిజన్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తెచ్చి మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపినట్లు చెప్పారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేయడానికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. విద్యాశాఖ నుంచి రూ.100 కోట్లు వెచ్చించి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి సైనికుల్లాంటి కార్యకర్తల బలం ఉందని, ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి గడపకూ బీఆర్ఎస్ సంక్షేమ కార్యక్రమాలు చేరాయని, వారందరినీ కలిసి మరింత మంచి కోసం బీఆర్ఎస్‌కు మద్దతు కోరాలన్నారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధులుగా పని చేయాలన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు అరవింద్ శర్మ, బేర బాలకిషన్, మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.